# ఆదిలాబాద్ వార్త

అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

బుధవారం 17, మే 2023 8 పేజీలు




## జిల్లా ప్రజల సంక్షేమం కోసం మొబైల్ మినీ ఆసుపత్రి



మొబైల్ మినీ ఆసుపత్రి వాహనాన్ని ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్

... జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త : జిల్లా ప్రజల సంక్షేమం కోసం భారత్ ఎలక్ట్రానిక్ లిమిటెడ్ హైదరాబాద్ వారి సౌజన్యంతో మొబైల్ మినీ ఆసుపత్రి వాహనాన్ని ప్రారంభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు.

2 లో..

## నకిలీ విత్తనాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి నిరంజన్‌రెడ్డి



పాల్గొన్న జిల్లా కలెక్టర్

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి

2 లో..

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త : రాష్ట్రంలో నకిలీ విత్తనాలను అరికట్టేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. మంగలవారం హైదరాబాద్‌లోని నూతన సచివాలయం నుండి వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, డిజిపి, పోలీసు, వ్యవసాయశాఖ ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు, వ్యవసాయాధికారులతో నకిలీ విత్తనాల నియంత్రణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి మాట్లాడుతూ వచ్చే ఖరీఫ్‌లో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## జిల్లాలోని సంబంధిత అధికారులు డెంగ్యూ వ్యాధిని అరికట్టాలి

2 లో..

జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త : జిల్లాలో డెంగ్యూవ్యాధి ప్రభల కుండా, నివారణ, నియంత్రణ కోసం పకడ్బందీగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డి అధి కారులను ఆదేశించారు.



డెంగ్యూ అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న కలెక్టర్

మంగళవారం రోజు డెంగ్యూ నివారణ దినోత్సవంను పురస్కరించుకుని కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన సమావేశంలో కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడారు.

## మిషన్ భగీరథ నీళ్లు ఎక్కడ..!



వివరాలు 6 లో..



-మంచినీటి కోసం గ్రామస్తులు అవస్థలు
-పట్టించుకోని అధికారులు

ఆదిలాబాద్, ప్రభాతవార్త: ఇంటింటికీ నీళ్లు సరఫరా చేస్తున్నామని ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుంటే క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది. గుక్కెడు నీటి కోసం మహిళలు నానా అవస్థలు పడుతున్నారు. తలమడుగు మండలంలోని లచ్చంపూర్ గ్రామంలో తాగునీటి కొరత తీవ్రంగా ఉంది. గత రెండు, మూడు సంవత్సరాల నుంచి మిషన్ భగీరథ పైపుల నుంచి నీళ్లు రాకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వేసవి కాలం కావడంతో మంచినీళ్లు కోసం నానా తంటాలు పడుతున్నారు.

## గ్రామీణ క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు కల్పించడానికి కృషి

2 లో..



-ఎమ్మెల్యే జోగురామన్న
- గెలుపొందిన జట్లకు బహుమతులు ప్రదానం

జైనథ్, ప్రభాతవార్త: దేశంలో ఉద్యమం ద్వారా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయడానికి అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నట్లు ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. జైనథ్ మండలంలోని గత నెల రోజులుగా నిస్వార్థ సేవ చేసి మరణించిన పంద్రే జనార్ధన్ నిరాల ప్రీమియర్ లీగ్ ముగింపు కార్యక్రమానికి మంగళవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

## అధిక ఎండల నుండి జాగ్రత్తలు వహిస్తూ పోలీసు విధులు నిర్వర్తించాలి



వివరాలు 2 లో..

... జిల్లా ఎస్పి కె. సురేష్‌కుమార్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో , ప్రభాతవార్త : ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం నుండి అధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని పోలీసులు తమ విధులను నిర్వర్తించాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పి కె. సురేష్‌కుమార్ తెలిపారు. మంగళవారం అంబేద్కర్ చౌక్ వద్ద డ్యూటీలో ఉన్న పోలీస్ సిబ్బందికి వాటర్ బాటిల్స్, మజ్జిగ ప్యాకెట్స్‌తో పాటు వడగాలుల నుండిరక్షణ కొరకు కూలింగ్ గ్లాస్‌లను జిల్లా ఎస్పి అందజేశారు.

# జిల్లాలోని సంబంధిత అధికారులు డెంగ్యూవ్యాధిని అరికట్టాలి

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :

**మొదటిపేజి తరువాయి :** జిల్లాలో అధిక ప్రమాదం గల గ్రామాలను, వార్డులను గుర్తించి ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని నీరు నిలువలేకుండా చూడాలని, ప్రతీ ఫ్రైడే ను డ్రైడేగా పాటించి, దోమలు పెరుగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. లైన్ డిపార్ట్‌మెంట్స్ అన్ని కూడా సమన్వయంతో పనిచేసి జిల్లాలో వ్యాధులు ప్రభలకుండా చూడాలని కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజేంధర్, జడ్పి సీఈవో సుధీర్‌కుమార్, డిఈవో సరిత, కార్యక్రమ నిర్వహణ అధికారులు డాక్టర్‌లు రాజా రమేష్, శ్రీనివాస్, నయనారెడ్డి, జిల్లాలోని ఎంపిడివోలు, మున్సిపల్ కమీషనర్ తదితరులు పాల్గొన్నారు.

**డెంగ్యూ అవగాహన ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్**

కలెక్టర్ కార్యాలయంలో ఉదయం కలెక్టర్ వరుణ్‌రెడ్డి డెంగ్యూ అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కీటక, జనతా వ్యాధుల నివారణ నియంత్రణ పట్ల ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, వైద్యాధికారులను, వైద్య సిబ్బందిని ఆశా కార్యకర్తలను కోరారు. ఈ ర్యాలీలో డిప్యూటీ డిఎంఅండ్ హెచ్‌వో డాక్టర్ రాజేంధర్, కార్యక్రమ నిర్వహణ అధికారులు డాక్టర్‌లు శ్రీనివాస్,



రాజారమేష్, డిప్యూటీ జిల్లా విస్తరణ, మీడియా అధికారి బారే రవీంధర్, కమ్యూనిటీ అధికారులు, సబ్ యూనిట్ అధికారులు, పర్యవేక్షక సిబ్బంది, ఆరోగ్య సహాయకులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటిపేజి తరువాయి :** పోలీసుశాఖ అధికారుల సమన్వయంతో నకిలీ విత్తనాల రవాణా, విక్రయాలపై చర్యలు తీసుకోవాలని, జిల్లా మండల స్థాయిలో టాస్క్‌ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేసి నకిలీ విత్తనాలను అరికట్టడంపై పకడ్బందీ చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలో వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు, ఎస్పి సురేష్‌కుమార్, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఎక్కువగా పత్తి విత్త పంట సాగు చేయడం జరుగుతుందని, వచ్చే ఖరీఫ్‌లో రైతులు నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేసేందుకు




అవసరమైన చర్యలు చేపడ తామని తెలిపారు. పోలీసు శాఖను అను సంధానం చేసుకొని నకిలీ విత్తనాలను అరికట్టేందుకు కృషిచేస్తామని, జిల్లా మండల స్థాయిలలో టాస్క్‌ఫోర్స కమిటీలను ఏర్పాటు చేస్తామని, మహారాష్ట్ర సరిహద్దులలో తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేసి నకిలీ విత్తనాల రవాణాను అరికడ తామని తెలిపారు. ప్రభుత్వం అనుమతి, గుర్తింపు ఉన్న విత్తన సంస్థలకు సంబంధించిన నాన్యమైన విత్తనాలను కొనుగోలు చేసి వినియోగించుకునే విధంగా రైతులకు అవగాహన కార్య క్రమాలు నిర్వహిస్తామని తెలిపారు కాలం చెల్లిన, నకిలీ విత్తనాలను జిల్లాలో విక్రయించ కుండా పర్య వేక్షిస్తామని, వ్యవసాయశాఖ అధికారులతో ఎప్పటికప్పుడు తనిఖీలు చేపడతామని, నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై పీడి యాక్ట్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో ఆసిపాబాద్, కాగజ్‌నగర్ డివిజన్ల వారిగా టాస్క్‌ఫోర్స్ కమిటి నియమించి నకిలీ విత్తనాల విక్రయాన్ని నియంత్రించే విధంగా పటిష్టమైన చర్యలు చేపడతామని తెలిపారు. ఈ సమావేశంలో పోలీసు, వ్యవసాయశాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజల సంక్షేమ కోసం మొబైల్ మినీ ఆసుపత్రి

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త : మొదటిపేజి తరువాయి :** గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన ఆవరణలో మొబైల్



మినీ ఆసుపత్రి వాహనాన్ని జిల్లా అదనపు కలెక్టర్లు చాహత్ బాజ్‌పాయి, రాజేశం, ఇజల్లా పరిషత్ చైర్మన్ కోవలక్ష్మి ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు ఆత్రం సక్కు, బెల్ సంస్థ జీఎం శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసియాలోనే మొట్టమొదటి సారిగా ఆసిఫాబాద్ జిల్లాలో బెల్ సంస్థ వారి సౌజన్యంతో 2 కోట్ల రూపాయల విలువ గల మొబైల్ మినీ ఆసుపత్రి వాహనాన్ని జిల్లా ప్రజల సంక్షేమం కోసం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని మారుమూల ప్రాంతాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో మారుమూల గ్రామాలకు ఈ మొబైల్ మినీ ఆసుపత్రి వాహనం ద్వారా సేవలు అందించడం జరుగుతుందని, మధుమేహం, రక్తపోటు, కంటి,దంత, ఊపిరితిత్తులు, ఈసిజి, థైరాయిడ్ ఇతర సంబంధిత పరీక్షలకు మినీ ఆసుపత్రిలో అందించడం జరుగుతుందని, జిల్లా ప్రజలు మినీ ఆసుపత్రి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లా ప్రజల సంక్షేమం కోసం బెల్ సంస్థ ఈ వాహనాన్ని అందించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి జూనియర్ కళాశాల విద్యార్థుల కొరకు 15 కంప్యూటర్లు, జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆద్వర్యంలో దోమలు అత్యధికంగా ఉన్న ప్రాంతాల్లో ఓడోమాస్ క్రిముల పంపిణి, గత సంవత్సరం సెప్టెంబర్ నుండి ఈ సంవత్సరం మార్చి నెల వరకు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో లెర్న్ వితౌట్ కంప్యూటర్ స్కిల్స్ అంశంపై బెల్ కంపెని ద్వారా శిక్షణ అందించడం అభినందనీయమని అన్నారు. అనంతరం మొబైల్ మినీ ఆసుపత్రి వాహనంలో పరీక్షలు చేసి ల్యాబ్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రామకృష్ణ ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, బెల్ సంస్థ ప్రతినిధులు, వైద్య అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ నీళ్లు ఎక్కడ..!

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



**మొదటిపేజి తరువాయి :** గ్రామంలో ఉన్న రెండు చేతి పంపులు సరిగ్గా నీళ్లు రావడం లేదు. అయితే ఇటీవల స్థానిక సర్పంచ్ ముల్కల రాజేశ్వర్ గ్రామపంచాయతీ నిధుల నుంచి గ్రామంలో ఒక బోరును నడిపిస్తున్నారు. కానీ ప్రతిసారి ఆరు నెలలకు ఒకసారి ఆ బోరు నిరుపయోగంగా మారుతుంది. దీంతో గ్రామస్తులు మంచినీళ్ల కోసం అవస్థలు పడుతున్నారు. ప్రతిసారి సర్పంచ్ రూ.15 వేల నుంచి రూ.20వేల వరకు డబ్బులు పెట్టుకొని చేయించిన మళ్లీ ఆరు నెలలకు ఇదే పరిస్థితి వస్తుంది. మా గ్రామంలో మిషన్ భగీరథ తీసుకురావాలని సర్పంచ్ ముల్కల గంగమ్మ రాజేశ్వర్, గ్రామస్తులు ఏఈ ఎస్‌సీని జిల్లా అధికారులకు కలిసి మొర పెట్టుకున్నారు. కానీ ప్రతిసారి అధికారులు మూడు నెలల్లో మీ పని పూర్తి చేస్తామని చెప్పడమే తప్పా రెండు సంవత్సరాలు అవుతున్న పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బోర్లకు డబ్బులు పెట్టి ఉత్త చేతులు అవ్వడమే తప్ప ఇప్పటి వరకు బోర్లకు పెట్టిన డబ్బులు రాలేదని స్థానిక సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు పట్టించుకోకపోవడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి తాగునీటి కష్టాలు తీర్చాలని కోరుతున్నారు.

# అధిక ఎండల నుండి జాగ్రత్తలు వహిస్తూ పోలీసు విధులు నిర్వర్తించాలి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో , ప్రభాతవార్త :

**మొదటిపేజి తరువాయి :** ఈ సందర్భంగా బ్లూ కోల్ట్ గురించి, పెట్రోకార్



సిబ్బంది, ఇతర బందోబస్తులు చేసే పోలీసు సిబ్బందికి అధిక ఉష్ణోగ్రతల గురించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ సీఐ రాణా ప్రతాప్, టాస్క్‌ఫోర్స్ సీఐ సుధాకర్, ఎస్ఐ గంగన్న, తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో నిత్యావసర వస్తువులు,పండ్లు పంపిణీ

కొడిమ్యాల,ప్రభాతవార్త :

కొడిమ్యాల మండలంలోని కొండాపూర్ గ్రామ ఉప సర్పంచ్ కోలాపురం రమేష్ కుమారుడు కోలాపూర్ డేవిడ్ పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం రోజున కరీంనగర్ లోని భవిత ఫౌండేషన్,వృద్ధాశ్రమంలోని 32 మంది వృద్ధు లకు నిత్యావసర వస్తువులను, పండ్లు,స్వీట్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోలాపురం ఏసుదాసు, దొంతరవేని సుజాత,గుండు శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాల రవాణా, విక్రయాలను అరికట్టాలి

**-రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

రాష్ట్రంలో నకిలీ విత్తనాల రవాణా, విక్రయాలను అరికట్టి రైతుల సంక్షేమానికి కృషి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర డి.జి.పి అంజనీకుమార్, రాష్ట్ర వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునంద రావు, పోలీసు, వ్యవసాయ శాఖల ఉన్నతాధికారులతో కలసి నకిలీ విత్తనాల నియంత్రణ, వరిధాన్యం కొనుగోలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ కొరకు ముందస్తు ప్రణాళికతో రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు అందే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తూ బడ్జెట్‌లో ఎక్కువ మొత్తాన్ని రైతుల సంక్షేమం, అభివృద్ధి కొరకు కేటాయిస్తుందని గుర్తు చేశారు. ప్రణాళికబద్ధంగా రైతులకు ఎరువులు, విత్తనాలు సకాలంలో అందించడంతో పంట దిగుబడి అధికంగా వచ్చి రైతుల అభ్యున్నతికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఖరీఫ్ సీజన్ కొరకు పంట సాగుకు అవసరమైన మేరకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్రంలోని విత్తన ఉత్పత్తి పరిశ్రమకు ఇబ్బంది కలుగకుండా నకిలీ విత్తనాల రవాణా, విక్రయాల నియంత్రణపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కాలం చెల్లిన, నకిలీ



విత్తఆనలను విక్రయించకుండా పర్యవేక్షించాలని నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై పి.డి. యాక్ట్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ జిల్లాలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనల మేరకు రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని, ఖరీఫ్ సీజన్‌లో పంటల సాగు కొరకు అనుమతి పొంది ప్రభుత్వం గుర్తింపు కలిగిన విత్తన సంస్థల విత్తనాలు వినియోగించే విధంగా వ్యవసాయ, వ్యవసాయ విస్తరన శాఖల అధికారుల సమన్వయంతో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి సుధీర్ రామ్‌నాథ్ కేకన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కల్పన, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణలో వచ్చేది రామరాజ్యమే

**- బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి మెడిసెమ్మ రాజు**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది రామరాజ్యమేనని బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి మెడిసెమ్మ రాజు అన్నారు. మంగళవారం రోజు ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ బీజేపీతోనే తెలంగాణలో అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ గెలిచిన వెంటనే పాకిస్తాన్ జిందాబాద్ అనే నినాదాలు వినిపించడం సిగ్గుచేటని, కాంగ్రెస్ నాయకత్వం దేశానికి ప్రమాదకరమన్నారు. దేశ ద్రోహులకు సహాయపడే కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, బీజేపీ అధికారంలోకి రావడం కొరకు హిందూ ఓటుబ్యాంక్ నిర్మాణం చేయాలని అన్నారు. దీనికోసం ప్రతీ గ్రామంలోని హిందువులు జాగృతం చేయాలని దిలావర్‌పూర్ మండల సమావేశంలో ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధులు స్వామి యాదవ్, అమరవేణి నర్సాగౌడ్, జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు ఒడిసెల అర్జున్, నాయకులు దొడ్డికింది ముత్యంరెడ్డి, ఫుల్‌టైమర్ అఖిల్‌రెడ్డి, మండల అధ్యక్షుడు సైలేశ్వర్, మండల ప్రధాన కార్యదర్శులు కోడె ముత్యం, హరీష్, మండల నాయకులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి

*ఖానాపూర్, ప్రభాతవార్త :*



కడెం మండలంలోని దిల్దార్‌నగర్ గ్రామంలో ఉపాధిహామీ కూలీలకు భారాసా నాయకులు మంగళవారం రోజున మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్య సేవకుడు కష్టపడేతత్వం సేవాగుణం కలిగిన నాయకుడు సమర్థతగా ఖానాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయగలిగే సత్తా కలిగిన నాయకుడు అయిన భుక్యా జాన్సన్ నాయక్ నాయకత్వంలో ఖానాపూర్ నియోజకవర్గంలో మళ్లీ బీఆర్ఎస్ పార్టీనే గెలిపించుకుందామని, ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను నాయకులు కూలీలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పురపాటి శ్రీనివాస్‌రెడ్డి, విజయ స్టీఫెన్, కోల శ్రీనివాస్, ఎంపిటిసి సభ్యులు నర్సింగ్ రమేష్, రాపర్తి లక్ష్మణ్, మాదాసు నగేష్, కాసుల రాజేశ్వర్, డాక్టర్ శ్రీనివాస్, కందురి నరేష్, వెంకటరమణ, దుమ్మ సురేష్, వేములవాడ అశోక్, మరపెల్లి సురేష్, నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు ఉన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుడు పూర్ణచంద్ బాధవత్

- పార్టీ బలోపేతం కోసం అహర్నిషలు కృషి చేస్తున్న వ్యక్తి
- అధిష్టానం ఆదేశిస్తే ఎమ్మెల్యేగా బరిలోకి
- ఆపదలో ఉన్న ప్రజలకు నేనున్నానని భరోసా
- నియోజకవర్గంలో పలు పర్యటనలు

*ఖానాపూర్, ప్రభాతవార్త :*



ఇటీవల కాలంలో నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి టికెట్ ఆశిస్తున్న వ్యక్తులలో పూర్ణచందర్ బాధవత్ ఒకరు. ఎన్నో సంవత్సరాలుగా వలస నాయకుల చేతుల్లో ఖానాపూర్ నియోజకవర్గం గురైందని, ఈసారి అలా కాకుండా నియోజకవర్గ స్థానిక వ్యక్తికి టికెట్ అందించి, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలిపేందుకు నియోజకవర్గ ప్రజలు మొగ్గు చూపుతున్నారని పూర్ణచంద్ యువసేన సభ్యులు అంటున్నారు. ఎవరైతే తన శ్రేయస్సు కోసం కాకుండా ప్రజల శ్రేయస్సు కోసం ప్రయత్నిస్తారో వారే నిజమైన నాయకులు అని పూర్ణచంద్ యువసేన సభ్యులు అంటున్నారు. తెలంగాణ ఉద్యమంలో పూర్ణచంద్ బాధావత్ పాల్గొన్నారు అని, ఎంపీ సంతోష్ కుమార్‌కి అనుచరుడుగా ఉంటూ తెలంగాణ రాష్ట్రంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ డైరెక్టర్‌గా పనిచేసి తెలంగాణ రాష్ట్రంలో తనదైన ముద్ర వేసుకున్నారు.

**స్థానిక వ్యక్తి..**

బాధవత్ పూర్ణచంద్ నాయక్ ఖానాపూర్ నియోజకవర్గంలోని జన్నారం మండలం పుట్టిగూడెం గ్రామానికి చెందిన వ్యక్తి. ఈయన బ్యాచిలర్ డిగ్రీ జర్నలిజంలో పూర్తిచేసి, తెలంగాణ ఉద్యమంలో పాల్గొని గ్రీన్ ఇండియా



ఛాలెంజ్ డైరెక్టర్‌గా పనిచేశారు. రాజ్యాభ సభ్యుడు సంతోష్‌రావుకు అనుచరుడుగా, ఉంటూ ఖానాపూర్ నియోజకవర్గంలో పూర్ణచంద్ బాదావత్ బీఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిషలు కృషిచేస్తూ గ్రామ గ్రామంలో పల్లె పల్లెలో ప్రతీ కార్యకర్తను ప్రతీ నాయకున్ని కలుపుకుని ముందుకు సాగుతున్నారు.



**నియోజకవర్గంలో లోకల్ నాన్ లోకల్ నినాదం...**

గతంలో ఎన్నడూలేనివిధంగా ఖానాపూర్ నియోజకవర్గంలో అధికార బీఆర్ఎస్ పార్టీలో లోకల్ నాన్ లోకల్ అనే చర్చ మొదలైంది. దీంతో తెలంగాణ ఉద్యమంలో తనదైన చురుకైన పాత్ర పోషించిన పూర్ణచందర్ నాయక్ నియోజకవర్గంలో నాన్ లోకల్ హఠావో.. లోకల్ బచావో అనే నినాదంతో నియోజకవర్గంలో ముందుకు దూసుకుపోతున్నారు. నియోజకవర్గంలో లోకల్ వారికే వచ్చే ఎన్నికల్లో అధిష్టానం టికెట్ ఇస్తుందని ధీమాగా ఉన్నారు పూర్ణ సేన నాయకులు.

**అధిష్టానం ఆదేశిస్తే ఎమ్మెల్యేగా బరిలోకి..**

ఖానాపూర్ నియోజకవర్గంలో అధికార బీఆర్ఎస్ పార్టీ నుంచి టికెట్ ఆశిస్తున్న వారి సంఖ్య రోజుకి పెరిగిపోతుంది. కేటీఆర్‌కు సన్నిహితునిగా చెప్పుకుంటున్న జాన్సన్ నాయక్ కొద్ది రోజులుగా నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. ఎమ్మెల్యే రేఖానాయక్, ఆదిలాబాద్ జడ్పి చైర్మెన్ జనార్థన్ రాథోడ్‌లు తనదైన శైలిలో ప్రచారంలో ఉన్నారు. కొన్ని సంవత్సరాలుగా ఖానాపూర్ నియోజకవర్గంలో చాలా మంది ఇతర ప్రాంతాలకు చెందిన నేతలే ఎక్కువగా పోటీలో ఉంటున్నారు. ఇందుకు ఎస్టీ నియోజకవర్గం కావడం ఒక కారణంగా చెప్పవచ్చు. అయితే లోకల్ వాసి, ఉద్యమకారుడు, యువకుడు అయిన బాధవత్ పూర్ణచంద్ నాయక్‌ను అధిష్టానం ఆదేశిస్తే బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా లోకల్ వాసిగా పోటీచేసి ఖానాపూర్ గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేస్తా అని అంటున్నారు.

# వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

*ఖానాపూర్, ప్రభాతవార్త :*

ఖానాపూర్ మండలం సుర్జాపూర్, బాదన్‌కుర్తి గ్రామాల రైతులు పండించిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా మంగళవారం రోజు ఖానాపూర్ ఎమ్మెల్యే అజ్మీర రేఖాశ్యామ్ నాయక్ వాటిని ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న రోజుల్లో వాతావరణంలో పెను మార్పులు చోటుచేసుకుంటున్న సందర్భంగా రైతులకు నష్టం కలుగకుండా చూడాలని వెంట వెంటనే ధాన్యం తరలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ వార్త

# 66వ సారి రక్తదానంచేసి ఆపదలో ఆదుకున్న సాయన్న ముదిరాజ్

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



నేటి రోజుల్లో ఒకసారి రక్తదానం చేయడానికి భయపడుతున్న తరుణంలో, ఆదపలో ఉన్నవారిని ఆదుకోవడం, ఆపన్నహస్తంగా నిలుస్తు మంగళవారం రోజు 66వ సారి రక్తదానం చేసి యాటకారి సాయన్న ముదిరాజ్ తన ఔదార్యాన్ని చాటుకున్నారు. నిర్మల్ పట్టణంలోని ఆదిత్య ఆసుపత్రిలో స్థానిక బ్రహ్మపురి కాలనీకి చెందిన విజయలక్ష్మి అనే మహిళ పేషెంట్ రక్తహీనతతో బాధపడుతుంది. ఈ విషయం తెలుసుకున్న సాయన్న ముదిరాజ్ తన సమయాన్ని కేటాయించి సరైన సమయంలో ఆసుపత్రికి వెళ్లి రక్తదానం చేసి ప్రాణాలను కాపాడారు. యాటకారి సాయన్న ప్రభుత్వ ఉపాధ్యాయులుగా, అసోసియేట్ ఎన్‌సీసీ అధికారిగా నిర్మల్‌లోని కస్బా ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తూ అందరి మన్ననలను పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో హిందూవాహిని రాష్ట్ర సంపర్క ప్రముఖ్ సుంకరి సాయి, ఐఆర్‌సి ఎస్ సభ్యులు అధికారి విజయ్, మూర్తి ప్రభు, కావేరి బ్లడ్ బ్యాంక్ సిబ్బంది కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డలకు వరం కళ్యాణలక్ష్మి

**- ఎంపిపి ఆయేషా అఫ్రోజ్‌ఖాన్**

*ముధోల్, ప్రభాతవార్త :*



దేశంలో ఎక్కడలేనివిధంగా పేద ఇంటి ఆడబిడ్డల పెళ్లికోసం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ప్రవేశపెట్టారని ముధోల్ ఎంపీపీ ఆయేషా అఫ్రోజ్‌ఖాన్ పేర్కొన్నారు. ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి సహకారంతో మంజూరైన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను మంగళవారం ముధోల్ తహసిల్దార్ కార్యాలయంలో మండలంతోపాటు వివిధ గ్రామాలకు చెందిన 55 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎంపిపి ఆయేషా, ఆయా గ్రామాల సర్పంచ్‌లతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయంతో ఎంతో మంది పేద కుటుంబాలకు పెండ్లి భారం తగ్గిందని తెలిపారు. ఆడపిల్లల తల్లితండ్రులు ఇబ్బంది పడవద్దు అనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి సహకారంతో మండల అభివృద్ధికి కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అఫ్రోజ్‌ఖాన్, తహసిల్దార్ తుకారాం, డిప్యూటీ తహసిల్దార్ ఆసిఫ్, మాజీ పీఏసీఎస్ చైర్మెన్ సురేందర్‌రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఖాలిద్, ముధోల్ సర్పంచ్ వెంకటాపూర్ రాజేందర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపిటిసి పోతన్న యాదవ్, నాయకులు సంతోషం కదం, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలపై ఏఐటియూసి ధర్నా

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



ఏఐటియూసి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు అక్బర్ అలీ మంగళవారం ఓపెన్ కాస్ట్ వద్ద కార్మికుల సమస్యలపై మాట్లాడారు. ఆర్‌కెపి ఓపెన్ కాస్ట్‌లో యాక్టింగ్ మేనేజర్ రామరాజు కార్మిక వ్యతిరేక విధానల వలన కార్మిక సోదరులు ఇబ్బందులకు గురి అవుతున్నారని, అదేవిధంగా భోజనం విరామ సమయంలో కూడా కార్మికులను చట్టాలను ఉల్లఘించి, కార్మిక హక్కులకు భంగం కలిగించడం సరికాదని మండిపడ్డారు. అంతే కాకుండా వేసవి ఎండల నేపథ్యంలో కొందరు కార్మికులు ఒకటి లేక రెండే రోజులు విధులకు రాకపోతే వారికి సస్పెండ్ లెటర్‌లు ఇచ్చి వారిని భయభ్రాంతులకు గురి చేస్తూ ఒంటెద్దు పోకడలు పోతున్నాడని తెలిపారు. అలాగే ఏసీలు లేని భారీ వాహనాలను నడపమని ఈపీ ఆపరేటర్‌లని బెదిరిస్తున్నాడని ఇలా చేయడం ఎంతవరకు సమంజసం అని యాజమాన్యంని ప్రశ్నించారు. ఇప్పటికైనా యాజమాన్యం ఈ విషంలో రామరాజుని వేరే చోటికి బదిలీ చేసి, కార్మికుల హక్కులను కాపాడాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఇదే సమస్యల విషయంలో బుధవారం ఏఐటియూసి ఆధ్వర్యంలో ఓసిపి వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని, కావున కార్మికులు ఈ ధర్నా కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ బ్రాంచి ఉపాధ్యక్షులు ఇప్పకాయల లింగయ్య, ఫిట్ సెక్రటరీ ఆంజనేయులు, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరి సంపత్ కుమార్, రామకృష్ణ, పూరెళ్ల శ్రీనివాస్, పోగుల

# శుక్రవారం డ్రైడే పాటించి నీటి నిల్వలను తొలగించాలి

## -డాక్టర్ సతీష్ కుమార్

లక్షెట్టిపేట, ప్రభాతవార్త



జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం లక్షెట్టిపేట పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో వెంకట్రావు పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో డెంగ్యూ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ ప్రజలందరూ తమ ఇంటి చుట్టూ ప్రక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వారానికి ఒకసారి ప్రతి శుక్రవారం డ్రైడే పాటించి నీటి నిల్వలను తొలగించాలని కోరారు. దోమలు పుట్టకుండా-కుట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే ప్రజలందరు దోమల ద్వారా సంక్రమించే వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు. అంతకు ముందు ర్యాలీ నిర్వహణలో భాగంగా ప్రజలకు కరపత్రాల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఈవో లక్ష్మణ్ స్వామి, హెల్త్ సూపర్‌వైజర్లు రత్నకుమారి, శాంతికుమారి, హెల్త్ అసిస్టెంట్లు యం.ఏ గఫూర్, వేణు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిఎం కప్ విజేతలకు బహుమతులు

దండేపల్లి, ప్రభాతవార్త



చీఫ్ మినిస్టర్ కప్ 2023 దండేపల్లి మండల స్థాయిలో విజయం సాధించిన జట్లకు మంగళవారం ద్వారక పాఠశాలలో మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్స్ అందజేశారు. తహసిల్దార్ హనుమంతరావు, ఎంపీడీవో మల్లేశం కబడ్డీ మొదటి విజేత చింతపల్లి గ్రామ పంచాయతీ, రెండవ విజేత చెల్కగూడ గ్రామ పంచాయతీ, వాలీబాల్ మొదటి విజేత లింగాపూర్ గ్రామపంచాయతీ, రెండవ విజేత దండేపల్లి గ్రామ పంచాయతీ, కోకో వెల్గానూర్ గ్రామ పంచాయతీ, ఫుట్‌బాల్ ద్వారక గ్రామ పంచాయతీ, 100 మీటర్ రన్నింగ్ జి.వర్ధన్ వెల్గనూర్ గ్రామపంచాయతీ, రెండో విజేత బి.శ్రావణ్ లక్ష్మీకాంతపూర్, 400 మీటర్స్ విజేత జి.వర్ధన్ వెల్గనూర్, 100 మీటర్స్, ఉమెన్ రన్నింగ్ దివ్య వెల్గనూర్, 400 మీటర్స్ ఉమెన్ రన్నింగ్ వర్షిత వెల్గనూర్. ఈ కార్యక్రమంలో దండేపల్లి, ద్వారక సర్పంచ్, నర్సాపూర్ ఎంపీటీసీ, ఎంపీవో సత్యనారాయణ, దండేపల్లి పిడి రవి, ద్వారక పిడి రాజ్ మహామద్, తాళ్ళపేట పిడి రాజన్న, రెబ్బనపల్లి పిడి సంతోష్, నాయకులు సిద్ది ప్రతాప్, శంకర్ రావు, పంచాయతీ కార్యదర్శులు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి శిశుమందిర్ మళ్లీ ప్రారంభం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నర్సాపూర్(జి) మండల కేంద్రంలో గల శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలను మళ్లీ ప్రారంభించనున్నామని క్షేత్ర ప్రశిక్షణ ప్రముఖ్ రావుల సూర్యనారాయణ తెలిపారు. శిశుమందిర్ పాఠశాలలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు ఎంతో మంది విద్యార్థులకు విద్యాబుద్దులతోపాటు క్రమశిక్షణ, దేశభక్తి, సమాజంపట్ల అవగాహన, మన దేశ చరిత్ర, సంస్కృతి, సాంప్రదాయాలను నేర్పించి కొన్ని అనివార్య కారణాల వల్ల మూతబడిందని, దాన్ని పూర్వ విద్యార్థులు, పూర్వ ఆచార్యులు, గ్రామ ప్రజలు, హితైషుల సహకారంతో ఈ విద్యాసంవత్సరం మళ్లీ తిరిగి ప్రారంభం కాబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కిషన్, కార్యదర్శి రాజేశ్వర్, విభాగ్ ప్రముఖులు నాగచారి, చంద్రశేఖర్‌రెడ్డి, ప్రభంధకారిణి, సమితి సభ్యులు, పూర్వ విద్యార్థులు, పూర్వ ఆచార్యులు పాల్గొన్నారు.

# పోలీసులు జాగ్రత్త వహిస్తూ విధులు నిర్వహించాలి

## -డీఎస్పి కరుణాకర్

కాగజ్‌నగర్ టౌన్, ప్రభాతవార్త :



వేసవికాలం దృష్ట్యా, అధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని పోలీసులు నిర్వహించే విధుల్లో జాగ్రత్తలు పాటించాలని డీఎస్పి కరుణాకర్ సూచించారు. దీనిలో భాగంగా విధులు నిర్వహించే పోలీసులకు మంగళవారం పట్టణంలోని టౌన్ పోలీస్ స్టేషన్‌లో వాటర్ బాటిల్స్, మజ్జిగ ప్యాకెట్స్ మరియు వడగాలుల నుండి రక్షణ కొరకు కూలింగ్ గ్లాసులను సిబ్బందికి అందజేశారు. బ్లూ క ఓల్ట్ సిబ్బంది పెట్రోల్‌కార్ సిబ్బంది మరియు ఇతర బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందికి అధిక ఉష్ణోగ్రతల నుండి తమ ఆరోగ్యాలను కాపాడుకుంటూ విధులు నిర్వహించాలని ప్రత్యేక సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ టౌన్ సీఐ బుద్దే స్వామి, టౌన్ ఎస్ఐ చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

మంచిర్యాల వార్త

# బెల్లంపల్లిలో ఇంటింటికి శాశ్వత ఇండ్ల పట్టాల పంపిణీ

బెల్లంపల్లి, ప్రభాతవార్త



బెల్లంపల్లి నియోజకవర్గంలోని బెల్లంపల్లి పట్టణం 2021వ వార్డులో ఇంటింటికి స్వయంగా వెళ్లి లబ్దిదారులకు శాశ్వత ఇండ్ల పట్టాలను బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రవీణ్, మున్సిపల్ చైర్మన్ శ్వేత, వైస్ చైర్మన్ సుదర్శన్, కౌన్సిలర్ గోసిక రమేష్, కమల, అశోక్, కో ఆప్షన్ సభ్యులు,ఏలూరి వెంకటేష్, నాయకులు శ్రీధర్, నెల్లి రమేష్, తడక రవి, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి 33వ వార్డులో కొనసాగుతున్న కంటి వెలుగు కార్యక్రమం

బెల్లంపల్లి, ప్రభాతవార్త



బెల్లంపల్లి పట్టణ హనుమాన్ బస్తీ 33వ వార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకం తెలంగాణ రాష్ట్ర సంపూర్ణ అంధత్వ కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య చేతుల మీదుగా ప్రారంభించబడి గత 6 రోజులుగా కంటి వెలుగుకు సంబంధించిన సంబంధిత అధికారులు, కౌన్సిలర్ వార్డులో ప్రజలందరికి కంటి వెలుగు కార్యక్రమం పై అవగాహన కల్పిస్తూ సక్సెస్‌ఫుల్‌గా కొనసాగుతుంది. ఇంకా ఎవరైనా కంటికి సంబంధించిన వ్యాధులతో బాధపడేవారు మా కంటి వెలుగు సెంటర్‌కు వచ్చి కంటి పరీక్షలు చేయించుకొని వైద్య అధికారుల సూచన మేరకు కంటి అద్దాలు వాడుతూ, అవసరమైన వారు కంటి ఆపరేషన్స్ చేయించుకోవాల్సిందిగా కోరుచున్నాం అని కౌన్సిలర్ పోలు ఉమాదేవి-శ్రీనివాస్ అన్నారు.

# రెండు ఎకరాల్లో మొక్కజొన్న పంట దగ్ధం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కుంటాల మండల కేంద్రంలోని అంబకంటి గ్రామానికి చెందిన రైతు శీల సునీల్‌కు సంబంధించిన మొక్కజొన్న పంట మంగళవారం రోజు విద్యుత్ ప్రమాదంతో పూర్తిగా కాలిపోయింది. కోసి కుప్పలు వేసిన మొక్కజొన్నపై ఉన్న విద్యుత్ తీగలు అంటుకుని నిప్పురవ్వలు పడి మంటలు వ్యాపించి రెండు ఎకరాల మొక్కజొన్న పంట కాలిబూడిదైందని రైతులు తెలిపారు. కాగా దీని విలువ రూ.40 వేలు ఉంటుందని రైతు సునీల్ ఆవేదన వ్యక్తం చేశాడు. తనను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం

## -జిల్లా జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు

*కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :*

కాగజ్‌నగర్ మండలంలోని కోసిని గ్రామంలో గ్రామ సర్పంచ్ నగునూరి శ్రీనివాస్‌గౌడ్ తన తండ్రి నగునూరి శ్రీహరి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పీవైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా ప్రజల సౌకర్యార్థం దాహార్తిని తీర్చేందుకు చలి వేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినంద నీయమని అన్నారు. చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోసిని గ్రామ సర్పంచ్ నగునూరి శ్రీని వాస్‌గౌడ్ ఈ సంద ర్భంగా ప్రజలను కోరారు. ఈ కార్య క్రమంలో ఉప సర్పంచ్ పెట్కులె విశ్వనాథ్,



కారోబార్ నగేష్, గ్రామస్థులు గౌత్రే భీమ్‌రావు, వడై రవి, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసిలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలి

*ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :*



హైకోర్టు తీర్పు ప్రకారం (ఏప్రిల్ 24న ఇచ్చిన తీర్పు) ఆర్టీసిలో మూడు నెలల్లో ఎన్నికల నిర్వహించాలని లేని పక్షంలో కార్మికులతో కలిసి మరో పోరాటానికి సిద్ధమవుతామని ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి భోగె ఉపేందర్ అన్నారు. మంగళవారం ఆర్టీసి ఎంప్లాయిక్ యూనియన్ (ఏఐటియూసి) ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ డిపోలో గేటు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఆర్టీసి కార్మికుల హక్కుల సాధన కోసం 55 రోజుల సమ్మె చేశారని అప్పుడు సీఎం కేసిఆర్ ఆర్టీసిలో యూనియన్లను రద్దు చేసి వెల్ఫేర్ బోర్డులు నియమించాలని, సీఎం నియమించిన వెల్ఫేర్ బోర్డులు కేవలం పైరవీలకే పరిమితం అయ్యారని ఆరోపించారు. యూనియన్‌లు రద్దు చేయడం వలన ఆర్టీసి కార్మికులపై రోజు రోజుకి పనిభారం, వేధింపులు ఎక్కువయ్యాయని అందోళన వ్యక్తం చేశారు. ఆర్టీసి కార్మికుల పెండింగ్‌లో ఉన్న పీఆర్‌సిని చేయాలని, హైకోర్టు ఉత్తర్వు ప్రకారం సిసిఎస్‌కు వెంటనే డబ్బులు చెల్లించానలి పలు డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో ఈనెల 30వ తేదీన ఇందిరాపార్కు దగ్గర సామూహిక నిరాహర దీక్షలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ ఆసిఫాబాద్ డిపో అధ్యక్షుడు అశోక్ కార్యదర్శి దివాకర్, సహాయ కార్యదర్శి లక్ష్మణ్, ఏఐటియూసి జిల్లా ఉపాధ్యాక్షుడు పిడుగు శంకర్, ఆర్టీసి కార్మికులు, ప్రవీణ్, పోచం, మారు, రఘులయ్య, ప్రైవేట్ డ్రైవర్లు తేజ, మల్లేష్, భీంరావు, శంకర్, బాలు, కిరణ్; లక్ష్మితో పాటు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడలతో పాటు చదువులో రాణించాలి

*ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :*



విద్యార్థులు క్రీడలతో పాటు చదువుల్లో రాణించాలని జడ్పీ చైర్మన్ కోవలక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ఇటీవల భూటాన్‌లో జరిగిన సౌత్ ఏషియన్ సాఫ్ట్ బేస్‌బాల్ క్రీడా పోటీలో బంగారు పథకం సాధించిన ఆసిఫాబాద్ మండలంలోని తుంపెల్లి గ్రామానికి చెందిన రేఖ తనిష్కను శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా జడ్పి చైర్మన్ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయి సాఫ్ట్ బేస్బాల్ క్రీడా పోటీలలో బంగారు పతకం సాధించి కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చారని కొనియాడారు. రాష్ట్రంలో క్రీడారులను ప్రోత్సహింస్తూ వారి ప్రతిభను గుర్తిస్తూ ప్రభుత్వం పెట్టపీఠ వేసిందని గుర్తు చేశారు. భవిష్యత్‌లో మరిన్న విజయాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జడ్పి చైర్మన్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్, బీఆర్ఎస్ నాయకులు అబ్దుల్లా, ప్రేమ్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా జడ్పీటిసి జన్మదిన వేడుకలు

*ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :*

టీఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి, జడ్పిటిసిల ఫారం జిల్లా అధ్యక్షుడు అరిగెల నాగేశ్వర్‌రావు జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో కేస్లాపూర్ హనుమాన్ ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జడ్పి చైర్మన్ కోవలక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కులు పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. కార్యకర్తలు, సంఘాల నాయకుల సమక్షంలో జడ్పీటిసి కేక్‌కట్ చేవారు. అనంతరం ఆలయం వద్ద భక్తులకు కార్యకర్తలకు విందు భోజనం ఏర్పాటు చేశారు. అంతకు ముందు ఆలయ అర్చకుడు శిరీష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో అడిషనల్ కలెక్టర్ రాజేశం, ఎంపిపి మల్లికార్జున్ యాదవ్, వైస్ ఎంపిపి సుంకరి పెంటయ్య, సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్, బీసి సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్నర్ రమేష్, ఆరె సంఘం సభ్యులు, సర్పంచ్‌ల సంఘం సభ్యులు, మాలీ సంఘం సభ్యులు, మైనార్టీ అసోసియేషన్ సభ్యులు, తెలి



సంఘం సభ్యులు, ఎంపిటిసిలు, జిల్లా పరిషత్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

*సిర్పూర్ (టి),ప్రభాతవార్త :*

సిర్పూర్ (టి) మంలడంలోని ఐకేపి ఆధ్వర్యంలో లోనవెల్లి, దుబ్బగూడెం వరి కొనుగోలు కేంద్రంను జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోఉకండా ఐకేపి ఆధ్వర్యంలో ప్రారంభించిన రైతులు కొనుగోలు కేంద్రం ఉపయోగించుకోవాలని సూచించారు. ధాన్యం తేమా శాతం ఎక్కువ ఉన్న కూడా ఐతులకు నష్టపోకుండా చూడాలని ప్రకటించిన ధరకే కొనుగోలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం దుర్గయ్య, సీసీ అజ్మీరా రాజేష్, ఏఈఓ శ్రీనివాస్, నేహా తపసుం, మండల కోఆప్షన్ సభ్యులు కిజర్ హుస్సేన్, సర్పంచులు చంద్రకళ, యాదగిరి బ్రహ్మయ్య, నాయకులు ప్రేమ్‌సాగర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, చుక్కారామ్, జునేత్, ఉమ్మాజి, మోయిన్, సురేందర్ రెడ్డి, గాజు రెడ్డి వెంకన్న, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

# పర్యావరణ పరిరక్షణకు ప్రజలు సహకరించాలి

*కాగజ్‌నగర్ , ప్రభాతవార్త :*




పర్యావరణ పరిరక్షణకు ప్రజలు సహకరించాలని సిర్పూర్ పేపర్ మిల్లు ప్రతినిధి తుమ్మ రమేష్, పర్యావరణ పరిరక్షణ కేంద్ర సంస్థ ప్రతినిధులు మినల్, అశోక్‌లు కోరారు. మంగళవారం కాగజ్‌నగర్ పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో సిర్పూర్ పేపర్ మిల్లు, పర్యావరణ పరిరక్షణ కేంద్ర సంస్థ ఆధ్వర్యంలో సంయూక్తంగా ప్లాస్టిక్ మరియు కాగితం, వ్యర్థ పదార్థాలు వేరు వేరుగా తడి, పొడి చెత్త, మెడికల్ వేస్ట్ ఈ వేస్ట్ వ్యర్థాలను వేరు వేరుగా చెత్త బుట్టల్లో వేసి తమ ఇంటి వద్దకు వచ్చిన చెత్త వాహనంలో వేయాలని ప్రజలకు విరించారు. అదే విధంగా ప్రతీ ఇంటి వెళ్లి అవగాహన కల్పించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆదర్శ పాఠశాల 6వ తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల

*ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :*

జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల (మోడల్‌స్కూల్)లో 2023-24 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో సీట్ల భర్తీకి సంబంధించిన ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల అయినటనఉల ప్రిన్సిపల్ అబ్దుల్ ఖలీద్ ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో ప్రవేశం కోరకు 779 మంది దరఖాస్తు చేసుకోగా, ఏప్రిల్ 16న ప్రవేశ పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ఈ పరీక్ష రాసిన 642 మంది ఫలితాలు పాఠశాల నోటీసు బోర్డులో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. రిజర్వేషన్ మరియు మెరిట్ ఆధార్ంగా 100 మంది విద్యార్థుల ఎంపిక జాబితా త్వరలో విడుదల చేయనున్నట్లు తెలిపారు.

# రక్తదానమే మహాదానం

## ... బంధం వెల్ఫేర్ సొసైటి అధ్యక్షుడు అమ్మ శ్రీకాంత్

*కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త :*




కాగజ్‌నగర్ పట్టణంలోని జీవనధార వాలంటరీ బ్లడ్ బ్యాంక్‌లో మంగళవారం బంధం వెల్లేఫర్ సొసైటి అధ్యక్షుడు అమ్మ శ్రీకాంత్ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం మహాదానమని యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు, సీనియర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఏఎన్ఆర్ అరిగెల నాగేశ్వర్‌రావు జన్మదిన సందర్భంగా రక్తదానం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ తాలూకా అధ్యక్షుడు ఆవుల రాజ్‌కుమార్, సత్యనారాయణ, జీవనధార వాలంటరీ బ్లడ్‌బ్యాంకన టెక్నిషియన్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు..

# వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



జాతీయ డెంగ్యూ, మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అడిషనల్ కలెక్టర్ రిజ్వాన్ భాష హాజరయ్యారు. అదేవిధంగా మలేరియా, డెంగ్యూ వ్యాధుల పట్ల అత్యధికమందికి అవగాహన కల్పించి ప్రజల ఆరోగ్య క్షేమ పట్ల నిరంతరం కష్టపడ్డ తలమడుగు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని డాక్టర్‌గా ప్రస్తుతం బేల మండలానికి చెందిన డాక్టర్‌గా పని చేస్తున్న డాక్టర్ వంశీకృష్ణకి, అంకోలి డాక్టర్‌గా పని చేస్తున్న డాక్టర్ రాహుల్‌కి హమాలీవాడలో పని చేసిన డాక్టర్ అవినాష్‌లకు అడిషనల్ కలెక్టర్ రిజ్వాన్ భాష, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్‌లు ప్రశంస పత్రాలను అందజేశారు. అదేవిధంగా మనుముందు కూడా ప్రజలకు ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు తోడునీడగా డాక్టర్లు ఉండాలని, ఇలాంటి అవార్డులను మరెన్నో సంపాదించాలని కోరారు.

# మిషన్ భగీరథ నీళ్లు ఎక్కడ..!

**మొదటి పేజీ తరువాయి...**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

ఇంటింటికీ నీళ్లు సరఫరా చేస్తున్నామని





ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుంటే క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది. గుక్కెడు నీటి కోసం మహిళలు నానా అవస్థలు పడుతున్నారు. తలమడుగు మండలంలోని లచ్చంపూర్ గ్రామంలో తాగునీటి కొరత తీవ్రంగా ఉంది. గత రెండు, మూడు సంవత్సరాల నుంచి మిషన్ భగీరథ పైపుల నుంచి నీళ్ల రాకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వేసవి కాలం కావడంతో మంచినీళ్ల కోసం నానా తంటాలు పడుతున్నారు. గ్రామంలో ఉన్న రెండు చేతి పంపులు సరిగ్గా నీళ్ల రావడం లేదు. అయితే ఇటీవల స్థానిక సర్పంచ్ ముల్కల రాజేశ్వర్ గ్రామపంచాయతీ నిధుల నుంచి గ్రామంలో ఒక బోరును నడిపిస్తున్నారు. కానీ ప్రతిసారి ఆరు నెలలకు ఒకసారి ఆ బోరు నిరుపయోగంగా మారుతుంది. దీంతో గ్రామస్తులు మంచినీళ్ల కోసం అవస్థలు పడుతున్నారు. ప్రతిసారి సర్పంచ్ రూ.15 వేల నుంచి రూ.20వేల వరకు డబ్బులు పెట్టుకొని చేయించిన మళ్లీ ఆరు నెలలకు ఇదే పరిస్థితి వస్తుంది. మా గ్రామంలో మిషన్ భగీరథ తీసుకురావాలని సర్పంచ్ ముల్కల గంగమ్మ రాజేశ్వర్, గ్రామస్తులు ఏఈ ఎస్‌సీని జిల్లా అధికారులకు కలిసి మొర పెట్టుకున్నారు. కానీ ప్రతిసారి అధికారులు మూడు నెలల్లో మీ పని పూర్తి చేస్తామని చెప్పడమే తప్పా రెండు సంవత్సరాలు అవుతున్న పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బోర్లకు డబ్బులు పెట్టి ఉత్త చేతులు అవ్వడమే తప్ప ఇప్పటి వరకు బోర్లకు పెట్టిన డబ్బులు రాలేదని స్థానిక సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు పట్టించుకోకపోవడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి తాగునీటి కష్టాలు తీర్చాలని కోరుతున్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**- ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



తానూర్ మండలంలోని జౌల(కె), కళ్యాణి, కుప్టి, వడ్గాం గ్రామాలలో మంగళవారం ముధోల్ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి పర్యటించి పలు అభివృద్ధి పనులకు భూమిపూజచేసి పనులను ప్రారంభించారు. జౌల(కె) గ్రామంలో రూ.2 లక్షలతో ఎస్సీ కమ్యూనిటి హాల్, రూ.2 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూ చేసి పనులను ప్రారంభించారు. కళ్యాణి గ్రామంలో అడెల్లి పోచమ్మ ఆలయ నిర్మాణానికి రూ. 2 లక్షలతో భూమిపూజ చేశారు. కుప్తి గ్రామంలో రూ. 2 లక్షలతో ఎస్సీ కమ్యూనిటి హాల్, రూ.3 లక్షలతో బుద్ద విహార్, రూ.2 లక్షల 50 వేలతో వ్యవసాయం రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం వడ్గాం గ్రామంలో రూ.35 లక్షలతో నిర్మిస్తున్న హనుమాన్ ఆలయం నిర్మాణ పనులను పరిశీలించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం యొక్క ప్రహారీగోడ నిర్మాణ పనులకు రూ. 2 లక్షలతో భూమిపూజ చేసి గ్రామం నుంచి వ్యవసాయ పొలానికి వెళ్లే రోడ్డుపై గ్రావెల్స్ కోసం రూ.2 లక్షల 50 వేల నిధులతో భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మెన్ పోతారెడ్డి, మాజీ ఎంపీపీ బాశెట్టి రాజన్న, మండల కో ఆప్షన్ సభ్యులు గోవింద్ రావు పటేల్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు తాడేవార్ విఠల్, స్థానిక సర్పంచ్ సంతోష్ పటేల్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు చంద్రకాంత్, ఎంపిటిసి లక్ష్మణ్, మాజీ సర్పంచ్ ఆత్మరాం, హైమద్ పల్లె విఠల్, ఇరేష్, మండల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు పదోన్నతులు సహజం

జైనూర్,ప్రభాతవార్త :

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు పదోన్నతలు పదవీ విరమణ సహజమని జైనూర్ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ ఆత్రం భగవంతు రావు మార్కెట్ కమిటి ఉద్యోగుల ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఆడేళ్ల అన్నారు. జైలు మార్కెట్ కమిటి కార్యదర్శిగా పనిచేసిన ఆజామ్‌అలీ గ్రేట్ 2 కార్యదర్శిగా పదోన్నతిపై బదిలీ కావడంతో మంగళవారం మార్కెట్ కమిటి యార్డులో ఆయనకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా మార్టెక్ కార్యదర్శిగా ఆజామాలి ఎన్నో సేవలు చేశారని మార్కెట్ కార్యాలయ అభివృద్ధికి ఎంతో కృషిచేశారని మార్కెట్ కమిటికి అత్యధికంగా ఆదాయం వచ్చేలా కృషి చేశారని అన్నారు. ఇక్కడ చేసిన మంచి సేవలు అక్కడ కూడా చేయాలని వ్యాపారులకు ప్రజలకు రైతులుక ఎళ్లప్పుడు సమస్యలు పరిష్కరించే విధంగా అప్యాంగా ఉంటూ సేవలందించాలని ఆయన సేవలు ప్రశంసనీయమని అన్నారు. అనంతరం అజామ్‌అలీ మెమోంటో పుష్పగుచ్చాలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మెస్రం పార్వతి లక్ష్మణ్, సహకార చైర్మన్లు కొడప హన్ను పటేల్, కేంద్రీ శివాజి, తహసీల్దార్ షామీర్ హైమద్ ఖాన్, ఆర్ఐ సుధాకర్, బ్యాంక్ మేనేజర్ సత్యశీల శివాని, సర్పంచ్‌లు గోవిందరావు, నాగోరావు, రాము, మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్లు శంకర్, గంగారాం, వ్యాపార సంఘం నాయకులు రమేష్, గోపాల్, ఇక్బాల్, బివాజి, అశిక్‌అలీ, అలీమ్, బీఆర్ఎస్ యువ నాయకులు అంబాజిరావు, మార్కెట్ కమిటి డీఈఓ మధు, వ్యాపారులు, మార్కెట్ కమిటి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ వార్త

మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

# వధూవరులను ఆశీర్వదించిన జడ్పీ చైర్మన్

ఉట్నూర్, ప్రభాతవార్త:



ఉట్నూర్ మండలంలోని ఎందా గ్రామానికి చెందిన చవన్ భగవాన్‌దాస్ కూతురు వివాహ వేడుక ఉట్నూర్‌లోని హెచ్‌కేజీఎన్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ వేడుకలకు ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకలు ఆదిలాబాద్ ఆర్‌డీఓ రాథోడ్ రమేశ్, నిర్మల్ విద్యుత్ శాఖ ఎస్ఈ జైవంత్‌రావు, గుడిహత్నూర్ సర్పంచ్ జాదవ్ రమేశ్, జీవ వైవిధ్య మేనేజ్‌మెంట్ జిల్లా కమిటీ సభ్యులు మరసుకోల తిరుపతి, ఉట్నూర్ గంగారం నాయక్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షుడు పుట్టిన రోజు వేడుకలు

ఉట్నూర్, ప్రభాతవార్త:



తొలి, మలి దశ ఉద్యమకారుడు, బీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేశ్ పుట్టిన రోజు వేడుకలు మంగళవారం అంబేద్కర్ చౌక్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో దళిత జేఏసీ నాయకులు కాంబ్లే ప్రజ్ఞాశీల్, బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కొల్లూరి స్వామి, దళిత సీనియర్ నాయకులు మోతే రాజన్న, జాడి వెంకటేష్, జుబేర్‌ఖాన్, హన్మంతు, యువ నాయకులు రాజేష్ జాదవ్, మిత్రులు సాడిగె రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

# దేశ ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

**-అప్పిల్ స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాథోడ్ పార్వతి**

నేరడిగొండ, ప్రభాతవార్త:



దేశ ప్రజలు మార్పు కోరుకుంటున్నారనే విషయం కర్ణాటక ఫలితాలతో స్పష్టమైందని అప్పిల్ స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాథోడ్ పార్వతి అన్నారు. ఆల్ ఇండియా ఆదివాసీ కాంగ్రెస్ కమిటీ వైస్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్‌ను సోమవారం సాయంత్రం హైదరాబాద్‌లో కుటుంబ సమేతంగా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పునర్ నిర్మాణంలో భాగంగా రాహుల్ గాంధీతో కలిసి కశ్మీర్ నుంచి కన్యకుమారి వరకు భారత్ జోడే యాత్రలో తెలంగాణ రాష్ట్రం నుంచి తనవంతు బాధ్యతగా పాదయాత్రల పాల్గొన్నారని గుర్తు చేశారు. పార్టీని పటిష్టపర్చి కర్ణాటక రాష్ట్రంలో ఘన విజయాన్ని సాధించి పెట్టడంలో ఎంతగానో శ్రమించారని కొనియాడారు. ఈకార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు ఉన్నారు.

# డెంగ్యూ వ్యాధిని నివారణకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలి

**-డిప్యూటీ డీఎంహెచ్ఓ సీతారాం**

కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త :



డెంగ్యూ వ్యాధిని నివారణకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ సీతారాం పేర్కొన్నారు. మంగళవారం జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం పురస్కరించుకుని డిప్యూటీ డిఎంహెచ్ఓ సీతారాం ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి పలు వీధుల గుండా ర్యాలీ నిర్వహించి డెంగ్యూ వ్యాధి నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్ఓ మాట్లాడుతూ రాబోయే వర్షాకాలంలో డెంగ్యూ జ్వరాలు రాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని , ప్రజలు తమ ఇంటి చుట్టు వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు. డెంగ్యూ వ్యాధి ఎడిస్ ఈజిప్ట్ అనే దోమకాటుతో సంక్రమిస్తుందని, ఈ వ్యాధి చికెన్ గున్యా కంటే ఎక్కువగా శరీరంలోని శక్తిని హరిస్తుందని తెలిపారు. ఈ వ్యాధికి చికిత్స లేదని నివారణ ఒక్కటే మార్గమని పేర్కొన్నారు. అదే విధంగా దోమ తెరలను ప్రతీ ఒక్కరు ఉపయోగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఓ డీవీఎస్ఓ డాక్టర్ అజీం, పీఓ ఎన్‌సిడి డాక్టర్ నేహ, సీహెచ్ఓ ఐజాక్, హెచ్ఈఓ కోటేశ్వర్, ఎస్‌యూఓ అనీసుద్దీన్, సూపర్‌వైజర్లు, ఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ వ్యాధిని నివారించేందుకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలి

ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :

డెంగ్యూ వ్యాధిని నివారించేందుకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలని డిఎంహెచ్ఓ రామకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ముందుగా ప్రభుత్వం ఆసుపత్రి ఆవరణలో జెండా ఊపి వ్యాధి అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి ఎడిస్ ఈజిప్ట్ అనే దోమకాటుతో సంక్రమిస్తుందని, ఈ వ్యాధి చికెన్ గున్యా కంటే ఎక్కువగా శరీరంలోని శక్తిని హరిస్తుందని తెలిపారు. ఈ వ్యాధికి చికిత్స లేదని నివారణ ఒక్కటే మార్గమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రతీ ఒక్కరు తమ ఇంటి ఆవరణలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి ఆవరణలో నీటిని నిల్వ లేకుండా చూడాలని సూచించారు. అదే విధంగా దోమ తెరలను ప్రతీ ఒక్కరు ఉపయోగించాలని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ సుధాకర్ నాయక్, వైద్యులు సత్యనారాయణ, వినోద్, అమన్, హర్షవర్ధన్,



జిల్లా ఆరోగ్య బోధకుడు రషీద్, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ-గవర్నెన్స్ జాతీయ అవార్డుల కొరకు నామినేషన్ల స్వీకరణ

**-మినిస్ట్రీ ఆఫ్ పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్, పెన్షన్, అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్, పబ్లిక్ గ్రీవెన్స్ శాఖ అధికారి సంజీవ్ సక్సేనా**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త



ఈ-గవర్నెన్స్ కార్యక్రమాల అమలులో నైపుణ్యాన్ని గుర్తించి ప్రోత్సహించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం అందించే జాతీయ అవార్డుల కొరకు నామినేషన్లను ఆన్‌లైన్ స్వీకరించడం జరుగుతుందని మినిస్ట్రీ ఆఫ్ పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్, పెన్షన్, అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్, పబ్లిక్ గ్రీవెన్స్ శాఖ అధికారి సంజీవ్ సక్సేనా తెలిపారు. మంగళవారం ఢిల్లీలోని సర్దార్ పటేల్ భవన్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మినిస్ట్రీ ఆఫ్ పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్, పెన్షన్స్, అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్, పబ్లిక్ గ్రీవెన్స్ శాఖ అధికారి మాట్లాడుతూ ఈ సంవత్సరం ఈ-గవర్నెన్స్-2023 జాతీయ అవార్డుల కొరకు నామినేషన్లు ఆహ్వానించడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర మంత్రిత్వ శాఖల/విభాగాలు, రాష్ట్ర/యు.టి. ప్రభుత్వాలు, జిల్లాలు, స్థానిక సంస్థలు, విద్యా/పరిశోధన సంస్థలు(ప్రభుత్వం లేదా ప్రభుత్వేతరమైనవి) 5 కేటగిరిల క్రింద స్టార్టప్‌లు అర్హత ప్రమాణాల ప్రకారం వివరించడం జరిగిందని, ఈ-గవర్నెన్స్ స్కీమ్-2023 జాతీయ అవార్డుల కొరకు నామినేషన్ పంపడానికి సంబంధించిన పద్దతులు, మార్గదర్శకాలతో పాటు, అవార్డు పథకం ఇతర వివరాల శాఖ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని, జాతీయ అవార్డుల నామినేషన్లు వివరాల ప్రకారం ఆన్‌లైన్‌లో సమర్పించబడుతాయని, ఈమెయిల్/హ్యాండ్/పోస్ట్/కోరియర్/ఫ్యాక్స్, హార్డ్ కాపీగా మరేదైనా రూపంలో పంపిన నామినేషన్లు ఆమోదించబడవని, ఈ నెల 25వ తేదీలోగా నామినేషన్లు సమర్పించాలని తెలిపారు. వివరాలకు ఈ-గవర్నెన్స్ కార్యదర్శి, డిపార్ట్‌మెంట్ ఆఫ్ అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్, పబ్లిక్ గ్రీవెన్స్, 5వ అంతస్తు, సర్దార్ పటేల్ భవన్, సంసద్ మార్గ్, న్యూఢిల్లీలో సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) బి.రాహుల్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్‌తో అధిక లాభాలు

**- జడ్పిటిసి కుమార్**

చందుర్తి, ప్రభాతవార్త :

ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు వసానతయని చందుర్తి జడ్పిటిసి సభ్యులు నాగం కుమార్ అన్నారు. చందుర్తి మండలం మర్రిగడ్డ రైతు వేదికలో ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ నాగం కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని రైతులు ఆయిల్ ఫామ్‌పై దృష్టి సారించి అధిక లాభాలు పొందాలన్నారు. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు ఆయిల్ ఫామ్‌తోనే సాధ్యమన్నారు. ఆయిల్ ఫామ్ క్లస్టర్ అధికారి శేఖర్ ఆయిల్ ఫామ్ సబ్సీడీని రైతులకు వివరించారు. ఎస్సీ ఎస్టీలకు 100 శాతం సబ్సీడీ, బీసీలకు 90 శాతం, ఓసీలకు 80 శాతం సబ్సీడీపై యూనిట్లు అందజేస్తామన్నారు. ఎకరానికి 50 మొక్కలు అవసరం ఉంటాయని సబ్సీడీ పోను రైతులు వెయ్యి రూపాయలు చెల్లిస్తే సరిపోతుందన్నారు. వ్యవసాయ అధికారి ప్రణీత ఆయిల్ ఫామ్ యొక్క ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జోగాపూర్ ఎంపిటిసి మ్యాకల గణేషన, రైతుబంధు కోఆర్డినేటర్ దారం బాల్‌రెడ్డి, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు శిరీష, దీపిక, శ్వేత, సింగిల్విండో డైరెక్టర్ నాగం శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.



# తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి ఆర్‌టిఐ విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా ఎం.డి అష్రఫ్ నియామకం

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :



హైదరాబాద్ కేంద్రంగా ఉన్న తెలంగాణ రైతు హుక్కుల సాధన సమితి ఆర్‌టిఐ విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా కాగజ్‌నగర్‌కు చెందిన ఆర్‌టిఐ ఆక్టివ్ అండ్ ట్రైనర్ ఎం.డి అష్రఫ్‌ను నియమించినట్లు ఆయన మంగళవారం తెలిపారు. ఈ మేరకు సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ప్రేమ్‌సాగర్, అధ్యక్షులు బాలు యాదవ్ నియామక పత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం ఆర్టీఐ రక్షక్ విభాగానికి రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా కొనసాగుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అష్రఫ్ మాట్లాడుతూ రైతు లేనిదే రాజ్యం లేదని, రైతుల పండించే ధాన్యంతోనే మనిషి జీవించగలుతున్నాడని సమాజంలో అంతటి ప్రాధాన్యత కలిగి రైతు నేడు అతివృష్టి, అనావృష్టి, గిట్టుబాటు ధర లేకపోవడం, తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించలేని ధీనస్థితిలో రైతు ఉన్నాడని, దీనిని ప్రభుత్వాలు ఆసరా చేసుకొని ప్రతీ ఎన్నికల్లో పంట నష్టపరిహారం ఇస్తామని, గిట్టుబటు ధర కల్పిస్తామని, రుణమాఫి చేస్తామని అంటు మాటలుచెప్పి ఓటుల రాబట్టుకుంటోంది తప్పితే రైతు సంక్షేమానికి కృషిచేయడం లేదని తెలిపారు. నా మీద నమ్మకంతో నన్ను ఆర్టిఐ విభాగానికి రాష్ట్ర అధ్యక్షుగా నియమించిన రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు.

# యువత మేదో సామర్థ్యాన్ని ప్రొత్సహించేందుకు క్విజ్ పోటీలు

**- జిల్లాలోని యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలి**

**- రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్**

సిరిసిల్ల బ్యూరో, మే 16, ప్రభాతవార్త :



యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా తెలంగాణ యువ శక్తిని మేల్కొపే దిశగా వారి మేదో సామర్థ్యాన్ని గుర్తించి ప్రొత్సహించేందుకు రాజీవ్ గాంధీ క్విజ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు ఆది శ్రీనివాస్ తెలిపారు. యువత తమ జనరల్ నాలెడ్జ్‌ను మెరుగు పరుచుకోవడం, తమ పరిధి దాటి విభిన్నంగా ఆలోచించే వీలు కల్పించడం కోసమే ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. భారతీయ చరిత్ర, తెలంగాణ చరిత్ర, తెలంగాణ ఉద్యమం లాంటి వర్తమాన అంశాలపై ప్రపంచ వ్యాప్తంగా విస్తృత అవగాహన కల్పించడం, కుటంబం, స్నేహితులతో యువత నిర్మాణాత్మక చర్చలను చేపట్టేలా చేయడం కోసమేనన్నారు. ఈ క్విజ్ పోటీలకు జూన్ 1 రిజిస్ట్రేషన్‌కు చివరి గడువని, జూన్ రెండున పరీక్ష జరుగుతుందని శ్రీనివాస్ తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ కోసం 7661899899 అనే నంబర్‌కు మిస్డ్‌కాల్ ఇవ్వలన్నారు. పరీక్ష కాల వ్యవది 60 నిమిషాలు ఉంటుందని, 60 ప్రశ్నలకు మల్టిపుల్ చాయిస్ ఉంటుం దన్నారు. ఎలాంటి సందేహాలున్న 8142903456 అనే నంబర్‌కు కాల్ చేయలన్నారు. ఈ పోటీల్లో జనరల్ నాలెడ్జ్, కరంట్ అఫైర్స్, తెలంగాణ చరిత్ర, ఉద్యమం, దేశ అభివృద్ధి, ప్రణాళికలు, విదానాలపై పరీక్ష ఉంటుందన్నారు. ఈ క్విజ్‌లో పాల్గొనే యువతి, యువకులు 7661899899 అనే నంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వగానే ఒక ఎస్ఎంఎస్ ద్వారా వెబ్ లింక్ పంపుతారని, ఆ లింక్‌న ఒపెన్ చేసి పేరు. మోబైల్ నంబర్, ఐడిని పొందుపరిచిన తరువాత ఓటిపి పంపిస్తారని, ఆ తరువాత అప్లికేషన్ సబ్మిట్ చేయగానే పూర్తవుతుందన్నారు. జూన్ రెండున అభ్యర్థులు తమ పోన్ నంబర్, హాల్‌టికెట్ నంబర్‌తో లాగిన్ అయ్యి పరీక్ష రాయవచ్చని ఆది శ్రీనివాస్ తెలిపారు. ఈ క్విజ్ పోటీల్లో బహుమతులు ప్రతి నియోజకవర్గానికి మొదటి బహుమతి లాప్‌టాప్, స్మార్ట్‌పోన్, ట్యాబ్ ప్రొత్సహంగా పది హండ్ స్మార్ట్ వాచ్‌లు, పది ఇయర్ ప్యాడ్‌లు, పది హార్డ్‌వేర్స్ ఆసెంబ్లీ నియోజకవర్గానికి టాపర్‌గా నిలిచిన యువతికి ఎలక్ట్రికల్ స్కూటీ అందజేస్తారని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# కొనసాగుతున్న వివోఏల సమ్మె

చందుర్తి, ప్రభాతవార్త :

తమ వేతనాలు పెంచాలని కోరుతూ వీవోఏలు గత 11 రోజుల నుండి నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు. మంగళవారం ప్లకార్డులు చేతబూని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 3900 వేతనంతో పూట గడవడం కష్టంగా మారిందని తమ వేతనాలను 26 వేలకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రమాదభీమా ఐదు లక్షలు కేటాయించాలని, ఆరోగ్య భీమా చేపట్టాలని, పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు.

# గ్రామీణ క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు కల్పించడానికి కృషి

## -ఎమ్మెల్యే జోగురామన్న
## - గెలుపొందిన జట్లకు బహుమతులు ప్రదానం

జైనథ్, ప్రభాతవార్త:

**మొదటిపేజి తరువాయి :** దేశంలో ఉద్యమం ద్వారా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయడానికి అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నట్లు ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. జైనథ్ మండలంలోని గత నెల రోజులుగా నిస్వార్ధ సేవ చేసి మరణించిన పంద్రే జనార్ధన్ నిరాల ప్రీమియర్ లీగ్ ముగింపు కార్యక్రమానికి మంగళవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆదిలాబాద్ నియోజక వర్గంలోని అన్ని గ్రామాలలో తెలంగాణ క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేశామన్నారు. ఇందులో భాగంగా మండల కేంద్రమైన జైనథ్‌లో రూ. 68.41 కోట్లతో మినీ స్టేడియం నిర్మాణానికి నిధులు



మంజూరు చేసిందన్నారు. ఈ క్రికెట్ క్రీడల్లో మొదటి బహుమతిగా తాంసి మండలం పొన్నారి గ్రామ జట్టుకు రూ. 41వేలు ఎమ్మెల్యే జోగురామన్న అందించడం జరిగింది. రెండవ బహుమతి మహారాష్ట్రలో ని బోరి గ్రామానికి 22వేల రూపాయలు బహుమతి నిరాల గ్రామానికి చెందిన జైనథ్ ఏఎంసీ డైరెక్టర్ పి. మనోహర్, తృతీయ బహుమతి జైనథ్ మండలంలోని మారుగూడ గ్రామానికి రూ. 11వేల బహుమతినిన నిరాల గ్రామ సర్పంచ్ చౌదరి సునంద ప్రభాకర్లు రూపాయలు, మెమోంటోను సంబంధిత క్రీడా జట్ల కెప్టెన్లకు అందజేసి క్రికెట్ క్రీడాకారులను అభినందించారు. ఈకార్యక్రమానికి జైనథ్ మండల ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, ఆదిలాబాద్ డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మాజీ ఎంపీపీ తల్లెల చంద్రయ్య, నిరాల మాజీ సర్పంచ్ సురేష్, ఆదిలాబాద్ మాజీ మార్కెట్ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్, పర్ధాన్ సమాజ్ జైనథ్ మండల అధ్యక్షులు పంద్రే గంగా ప్రసాద్, సుభాష్, సుధాకర్ పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైనన విత్తనాలు అందేలా చర్యలు

## - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



జిల్లాలో రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయం నుంచి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి, డీజీపీ అంజనీకుమార్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావులతో కలిసి జిల్లా కలెక్టర్లు, పోలీసు, వ్యవసాయ శాఖల అధికారులతో వానాకాలం సీజన్ ముందస్తు ఏర్పాట్లపై మీడియా కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖపై ప్రత్యేక శ్రద్ధ వహించి రైతులతో పాటు కోట్లాది మందికి ఉపాధి కల్పిస్తుందని తెలిపారు. వానాకాలం సీజన్‌కు సంబంధించి రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువుల నిల్వను ఉంచుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి, అదనపు కలెక్టర్ ఎన్ నటరాజ్, శిక్షణ సహాయ కలెక్టర్ పి. శ్రీజ, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతో డెంగ్యూను నివారిద్దాం

## - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్
## - జాతీయ డెంగ్యూ దినోత్సవం

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



డెంగ్యూ వ్యాధి ప్రమాద కరమమైనదని, ప్రజల భాగస్వామ్యంతో వ్యాధి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. మంగళవారం స్థానిక కేఆర్‌కే కాలనీలోని బస్తీ దవాఖానలో వైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ డెంగ్యూ దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. దోమల వల్ల వ్యాపించే డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి వ్యాధుల నియంత్రణకు ప్రజలందరికి అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో గత సంవత్సరం 207 డెంగ్యూ వ్యాధులు నమోదయ్యాయని తెలిపారు. వైద్య, మెప్మా మున్సిపల్ శాఖల సమన్వయంతో వ్యాధి నియంత్రణకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. వర్షాకాలం ప్రారంభ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండే ప్రదేశాలలో, పనికిరాని, వాడుకలో లేని వస్తువులను గుర్తించి వాటిని తొలగించాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించాలని, ఇంటి పరిసరాల్లో, మురుగు కాల్వల్లో చెత్తా తొలగించాలని, పూడికతీత చేపట్టి నీరు పారేటట్లు చూడాలని సూచించారు. ప్రజలకు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు డెంగ్యూపై అవగాహన కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాథోడ్ నరేందర్, మున్సిపల్ కమిషనర్ శైలజ, అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఢిల్లీలోని కేంద్రమంత్రి గడ్కరిని కలిసిన మంచిర్యాల బిజేపి నాయకులు

లక్షెట్టిపేట, ప్రభాతవార్త



మంగళవారం పెద్దపల్లి మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రగునాథ్ వెరబెల్లి ఆధ్వర్యంలో లక్షెట్టిపేట, దండేపల్లి, హాజీపూర్ నూతన రోడ్డు నిర్మాణం ఎన్‌హెచ్ 63 వలన నష్టపోతున్న రైతులు ఇంటియజమానులు ఢిల్లీలోని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరిని కలిసి వినతి పత్రం అందజేశారు. నూతన రోడ్డు నిర్మిణం ద్వారా పొలాలు, ఇండ్లు, పష్టపోతున్న వాటిని పున:పరిశీలించాలని న్యాయం చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దినికి కేంద్రమంత్రి స్పందించి ఎన్‌హెచ్ 63కు సంబంధిత అధికారులను వివరాలు తెలుసుకోమని ఆదేశించారు. బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట మున్సిపల్ బిజేపి అధ్యక్షుడు వీరమల్ల హరిగోపాల్, మూడు మండలాల బాధితులు పాల్గొన్నారు.

# సమస్యలను దూరం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## -ఎమ్మెల్యే జోగురామన్న

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



గత తొమ్మిదేళ్ల కాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దూరం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక బృహత్ పథకాలను అమలు చేసిందని, ఇదే సమయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ తీవ్ర ఇక్కట్లకు గురి చేస్తోంద ఎమ్మెల్యే జోగురామన్న పునరుద్ఘాటించారు. జిల్లా కేంద్రంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించగా, కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. పట్టణంలోని 13వ వార్డులకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సమావేశంలో పాల్గొనా వారికి ఎమ్మెల్యే దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల తీరుతో సహా కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు రాష్ట్ర ప్రభుత్వం సాధించిన ఘనతలను నాయకులు వివరించారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అలాల్ అజయ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారి సతీష్, నాయకులు అష్రఫ్, సాజిదోద్దీన్ పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించాలి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నకిలీ విత్తనాలపై రైతులకు వ్యవసాయశాఖ అధికారులు అవగాహన కల్పించాలని మంగళ వారం రోజు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్‌రెడ్డి వీసీలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగ అభివృద్ధికోసం ఎనలేని కృషి చేసిందని, దేశంలో ఏ రాష్ట్రంలో కూడా వ్యవసాయ రంగంలో ఇంత అభివృద్ధి చెందలేదన్నారు. అంతేకాకుండా గత కొన్ని సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యల ఫలితంగా నకిలీ విత్తనాల బెడద చాలా వరకు తగ్గిందని, కానీ అక్కడక్కడ ఇంకా ఏదో ఒక చోట నకిలీ విత్తనాల స్కాంలు బయటపడుతున్నాయని, వీటిని నిరోధించాల్సిన బాధ్యత అధికారులపై ఎంతైనా ఉందన్నారు. వర్షాకాలం ప్రారంభానికి ఇంకా ఎంతో సమయం లేదని, అందువల్ల రైతులు నకిలీ విత్తనాలు కొని మోసపోకుండా వారికి అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డితో పాటు జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజక వర్గ ప్రజలు పాడి పంటలతో సుఖంగా ఉండాలి

## - ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్న
## - నిరాల బీమన్న దేవాలయంలో పూజలు

జైనథ్, ప్రభాతవార్త:



ఆదిలాబాద్ నియోజక వర్గంలోని జైనథ్, బేల, ఆదిలాబాద్, ఆదిలాబాద్ పట్టణంలోని ఆయా గ్రామాల ప్రజలు, రైతులకు రాబోయే వర్షాకాలంలో సకాలంలో వర్షాలు కురిసి ఆదిలాబాద్ నియోజక వర్గ ప్రజలు పాడి పంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. జైనథ్ మండలంలోని నిరాల గ్రామంలో గత మూడు రోజులుగా జరుగుతున్న బీమన్న దేవాయలంలో ముగింపు రోజు అయిన మంగళవారం ఆలయంలో బీమన్న దేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకున్నారు. ఈసందర్భంగా గోండు వాయిద్యాల మధ్య బీమన్న దేవునికి నైవేద్యాన్ని సమర్పించారు. ఈకార్యక్రమంలో జైనథ్ ఎంపీపీ గోవర్ధన్, ఆదిలాబాద్ డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మండల మాజీ మార్కెట్ చైర్మన్ టి. చంద్రయ్య, గ్రామ సర్పంచ్ చౌదరి సునంద ప్రభాకర్, మాజీ సర్పంచ్ సురేష్, ఆదిలాబాద్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్, పర్ధాన్ సమాజ్ జైనథ్ మండల అధ్యక్షుడు పంద్రే గంగా ప్రసాద్, నాయకులు కేశవ్, అమృ, సుభాష్, సుధాకర్, ఉప సర్పంచ్ రవి పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేని కలిసిన నియోజకవర్గ వీఆర్‌ఏల కుటుంబాలు

ఖానాపూర్, ప్రభాతవార్త :



రాష్ట్ర వీఆర్ఏ జేఏసీ పిలుపుమేరకు స్థానిక ఎమ్మెల్యే నివాసంలో మంగళవారం రోజున ఖానా పూర్ నియోజకవర్గ వీఆర్‌ఏలు ఎమ్మెల్యేను కలిసి వారి సమస్యలను వివరిస్తూ వినతి పత్రంను ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖాశ్యాంనాయక్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీఆర్‌ఏల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి, సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని, ఈ సందర్భంగా వీఆర్‌ఏలు ఎమ్మెల్యేను కోరారు. ఎమ్మెల్యే స్పందిస్తూ తప్పకుండా ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకువెళ్లి వివరించి సమస్యలను తీరుస్తామని హామీనిచ్చారు.